# మల్లెపూలూ - మనోరథం

-కాశీనాథ & కాశీనాథ

**చం**దూ తొలి ప్రేమ వ్యవహారం "క్లిక్" కాబోయి "క్లినిక్" అయింది. కారణం అందమైన అమ్మాయిలకి బలమైన అన్నయ్యలుండవచ్చని సమయానికి తోచకపోవడమే.

ముక్కుపచ్చలారని ఆ పసివాడిని ముక్కు పచ్చడయ్యే ప్రమాదపు అంచుదాకా ప్రేమ వ్యవహారంలో రెచ్చగొట్టింది అల్లరి, చిల్లరి స్నేహితులేనని మా ఆవిడకి బాగా తెలుసు.

ఈ వ్యవహారంలో తాతగారికి తెలియకుండా తాను దాచుకున్న డబ్బంతా ఖర్చుపెట్టేశానన్న బాధే ఎక్కువగా ఉంది వాడికి.

ప్రేమలోపడి చెక్కు (బుక్కు) చెదరకుండా బయటికి వచ్చిన మనిషేలేడని చెప్పాక వాడు తేరు కున్నాడు.

ఒక్క ఎదురుదెబ్బకే అతడి విజ్ఞానస్థాయి బాగా పెరిగి "ప్రేమ ఖర్చుతో కూడుకున్న వ్యవ హారం" "ప్రేమకన్నా పెళ్ళే బెటరు" లాంటి స్టేట్ మెంట్లు తరచుగా వాడి నోటినుంచి వినవచ్చాయి.

పెళ్ళి రిస్కులేని వ్యవహారం అని మనసులో నాటుకుంది. నాటి (నప్పటి) నుంచి అల్లరి స్నేహితులకి దూరంగా ఉన్నా డని అనుకుంటున్నాను. కానీ వాడి విషయం పట్టించు కోలేదు.

ఉద్యోగికి ఆఫీసే లోకం అన్నట్లుకాకుంటే నిరుద్యోగికి లోకమే ఆఫీసు అన్నట్లు వాడు ఉన్నాడు.

'పెళ్ళే మంచిది' అని వాడు నిర్ణయించు కోకముందే వాడి తాతగారికి వీడికి తొందరగా పెళ్ళి చెయ్యాలన్న ఆలోచన వచ్చింది.

దానికి తగిన బ్యాక్ గ్రౌండు కూడా ఉంది. చంద్రం పెద్దన్నకి పెళ్ళి ఆలస్యం చేసే సరికి అతడు ప్రేమలో పడటం అది విఫలం కావడంతో దేవదాసుని గుర్తుకు తెచ్చేస్థాయిలో తాగుడు మూతలు మొధలుపెట్టి అచిరకాలంలోనే దేవదాసుని మరిపించే స్థాయికి (ఎ) దిగిపోయాడు. దాన్ని చూసే ఆయన ఈ పాఠం నేర్చుకున్నాడు.

వీడు బి.ఏ. పాసవగానే పెళ్ళి చెయ్యాలని మొదట్లో నిర్ణయించుకున్నాడు గాని అదెంత తప్పు నిర్ణయమో ఆయనకి 'కొన్ని' మార్చి సెప్టెంబర్లలోనే తెలిసివచ్చింది.

తానొకటి తలిస్తే ఇన్విజిలేటరు మరొకటి తలవటం, నిరసనగా వీడు పరీక్షహాలుకి ఒక శ్వేతపత్రం సమర్పించి రావడం మామూలయింది.

వివాహ ముహూర్తాలు వచ్చి వెడుతున్నాయి గాని బి.ఏ. పాసయ్యే ముహూర్తం మాత్రం వచ్చే జాడెక్కడా కనిపిం చడం లేదు. అందువల్ల ఆయన తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పేరిశాస్త్రిగారికి కబురు పంపించాడు.

ఆయన అఖండుడు. చాలా పెళ్ళిళ్ళు చేయించినవాడు. "పెళ్ళంటే నూరు అబద్ధాల పంట" అని మనస్ఫూర్తిగా నమ్మినవాడు. మంచి వాక్చాతుర్యం ఉండటం వల్ల చామన ఛాయలో ఉన్న అమ్మాయికూడా చామంతి ఛాయలో ఉన్నట్లు అబ్బాయిని భ్రమింపజెయ్యగలడు.

చందూకి ఈడూ జోడూ ఉన్న పిల్లని చూడమని తాతగారు అడగ్గానే 'ఈడూ జోడూ' ఉన్న సంబంధం కుదర్చటం ఒక పెద్ద పనిటండీ నాకు? కాక ముక్కుకి దొండపండునీ, చిలక ముక్కుకి నేరేడు పండు నీ కుదిర్చిన వాడిని నేను' అన్నాడు గర్వంగా.

అన్నాడేగాని అంత సులభంగా జరగనే లేదు. చందూకి నచ్చినా అతడి తాతగారికి నచ్చడం కష్టంగా ఉంది. ఆయన పరమసనాతనుడు. 'కోడిగుడ్డు దీపం' కూడా వెలిగించనంత ఛాందసుడు. డబ్బు దగ్గర గట్టి.

లుబ్ధావధాన్లకీ, సింగరాజు లింగరాజుకీ సాటి వాడు. తన మనవడన్నా ఈ కాలపు కుర్రకారన్నా సదభి ప్రాయంలేని వాడు.

వాళ్ళకి భయభక్తులూ, భక్తిశ్రద్ధలూ, శ్రద్ధాసక్తులూ లేవంటాడు.

'అంతెందుకు? వీడికి కాస్త సీరియస్‌గా ఉండటం కూడా రాదు. వీడికి వినాయక చంద్రుడు అని ఎందుకు పేరు పెట్టాము? అద్దంలో చూసుకుంటూ తనలో తను నవ్వుకుంటుంటే కదూ?' అంటాడు.

పైన చెప్పిన మూడు లక్షణాలూగల ఒద్దికైన బుద్ధిగల ఆడపిల్ల కోడలుగా వస్తే తప్ప వీడుబాగుపడడని అంటాడు.

అలాంటిపిల్ల పేరిశాస్త్రిగారు చూపించిన వాళ్ళలో లేనే లేదు.

ఈ లోపల జరగ వలసిన ప్రమాదం జరగనే జరిగింది. చంధూ మరొక అమ్మాయిని ప్రేమించాడు.

పేరిశాస్త్రిగారికి కాంట్రాస్టుగా మా ఆవిడ పాతికేళ్ళు నిండని చిన్నవయసుదైనా చాలా పెళ్ళిళ్ళు జరగడానికి కారణమైంది. ఆవిడ ఒక సంబంధం జరగాలని పట్టుబడితే తప్పకుండా జరిగేది. ఆ సంగతి పేరిశాస్త్రి గారికి తెలుసు. మా ఆవిడ మీద ఆయనకి పంతం, అసూయ ఉన్నాయి.

దానికి తోడు తాతగారు 'శాస్త్రీ నీమీద నాకు నమ్మకం లేదయ్యా. ఎప్పటికైనా మా అమ్మాయి ప్రియంవదే వాడికి మంచి సంబంధం చూడాలి. పట్టు చీర బహుమతిగా తీసుకోవాలి. నీకు పట్టుపంచ బహుమతి రాసిపెట్టి లేదు' అనటం మొదలు పెట్టాడు. చివరికి అది మా ఆవిడకీ పేరిశాస్త్రిగారికి 'వేసుకోని పందెం'లా చేసుకోని ఛాలెంజ్‌లా తయారయింది.

పట్టుపంచెమీది ఆసక్తివల్ల పేరిశాస్త్రి గారికి హడావిడి ఎక్కువైంది. దూరపు ఊళ్ళ సంబంధాలు కూడా చూడటం మొదలుపెట్టాడు. కడప లో ఏదో సంబంధం ఉందని తెలిసి స్వంత ఖర్చుల మీద అంతదూరం వెళ్ళి వాళ్ళని తీసుకువచ్చాడు.

పెళ్ళికూతురి తండ్రి బాటానో, మరేదో చెప్పుల కంపెనీలోనో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. శాస్త్రిగారు మంచి టైం చూస్తానంటే కాదని ఉదయం 8.55కి బయలుదేరాడు.

చంద్రం ఎత్తు అయిదు అడుగుల పద కొండున్నర అంగుళాలనీ, వయసు ఇరవై నాలుగు సం వత్సరాల పదకొండు నెలలనీ తెలిసి మహా సంబర పడిపోయాడు. సంబంధం ఖాయం చేసు కోవాలని ఉత్సాహపడ్డాడు. అమ్మాయి ఫోటో చూపించాడు బాగానే ఉంది. అయితే తొందరపడి కట్నం ముందే చెప్పాడు'.

ఇరవై నాలుగువేల తొమ్మిదివందలు ఇస్తాను. అంతకంటే ఇవ్వలేను అన్నాడు.

'పాతికవేలనకుండా వంద తగ్గించి చెబుతా డేమిటీ ఈయన? కక్కుర్తిగా ఉందే' అనుకుంటూ 'పూర్తి గా పాతికవేలూ ఇస్తే సంబంధం చూడటానికి వస్తాం' అంటూ చందూఫోటో పంపాడు తాతగారు.

మరి చందూఫోటో నచ్చలేదో, పాతికవేలు నచ్చలేదోగాని కడప(టి) వార్తల ప్రకారం సంబంధం కుదరనేలేదు.

చంద్రం క్రికెట్ అభిమాని. టెండుల్కరూ, వినోద్ కాంబ్లీ అంటే వీరభక్తి. క్రికెట్ టెస్టుగానీ వన్‌డే మ్యాచ్‌గానీ మొదలైతే మా టి.వి.కి అతుక్కుపోతాడు.

పగలంతా చూసినా రాత్రి హైలైట్స్ చూడా లంటాడు. 'క్రికెట్ టెస్ట్, క్రికెట్ టెస్ట్ సన్నీ ఈజ్ ది బెస్ట్, వన్ డే మ్యాచ్, వన్ డే మ్యాచ్ - కపిల్ హేజ్ నో మ్యాచ్' అని ఒక రైముకూడా తయారు చేశాడు.

చిన్నప్పుడు తెలుగు మాస్టారు తృతీయావిభక్తి ప్రత్యయాలు అడిగితే 'చేతన్ చౌహాన్ తోడన్ తోన్' అని చెప్పాడు తనకి తెలియకుండానే.

స్వంత టి.వి. ముందు కూర్చుని క్రికెట్ చూడాలని వాడి కోరిక. తాతగారు ససేమిరా ఒప్పుకోరు. ఇవన్నీ పాతకాలపు వేషాలంటాడు.

చంద్రం అంటే అభిమానం కొద్దీ మా ఆవిడ

రిష్కార మార్గం చూపించింది.

"బంగారంలాంటి సలహా చెబుతున్నాను. ।చరించు. ఒక స్నేహితుడి దగ్గర టి.వి. వారం ఉంచుకుంటానని చెప్పి తీసుకురా. మీ ఇంట్లో , ఊరికే వచ్చింది కాబట్టి మీ తాత తప్పని సరిగా ు. సినిమాలో, వార్తలో, రంగోలీనో, వాల్ట్‌డిస్నీనో, ్రెజుమెంట్లో, వరల్డ్ దిస్ వీకో ఏదో ఒకటి ాదు. ఆయన ఎంతకాదనుకున్నా ఆయన మనసు ంగా అభిప్రాయం ఏర్పరచుకుంటుంది. టి.వి. ఉండటం అవసరం అని గుర్తిస్తాడు. మీ తాతకి ులనిండా డబ్బుంది. చిన్నప్పటి స్కూల్లో మాస్టారు

ప్రతీరోజూ 'ప్రభాకర దర్శనమ్' కాకుండానే 'ప్రభాతే కర దర్శనమ్' అనుకునే వాడిని ఆదివారం మాత్రం 'రంగోలీ' టైముకి లేస్తాను.

ఈ ఆదివారం కళ్ళు నులుముకుని నిద్ర లేచేసరికి టి.వి. కాస్తా మాయం! హడావిడిగా మొహం కడుక్కుని పక్కింటి గోపాలరావు గారి టి.వి. కోసం వెళ్ళేసరికి రెండు పాటలు అయిపోయాయి. మా టి.వి. దాని డ్యూటీ అది చేస్తోంద నీ తర్వాత తెలిసి సరిపెట్టు కున్నాను.

నాలుగు వరల్డ్ దిస్ వీక్‌లు మిస్సయ్యాక బ్రహ్మాండంగా సక్సెస్ అయింది మా ఆవిడప్లాన్ చేస్తూ ఉంటాడు. అలాంటి మనిషి చేతకూడా కలర్ టి.వి. ప్రారంభోత్సవ పార్టీ ఏర్పాటు చేయించడమే కాక రాత్రికి కొత్త సినిమా ప్రోగ్రాము కూడా ఆయన ఖర్చుమీదే ఏర్పాటు చేయించింది. టిక్కెట్లు మేము ఎప్పుడూ మా పాల వాడితోనే తెప్పించుకుంటాము.

వాడికే చెప్పింది. 'నీట ముంచినా, పాల ముంచినా, నీరు కలిపిన పాలలో ముంచినా నీదేభారం' అంటూ... వాడు పౌరుషంగా టిక్కెట్లు తీసుకువచ్చాడు.

పార్టీలో పేరిశాస్త్రిగారు కొబ్బరికాయ కొట్టారు. మా ఆవిడ ఉప్మా, కాఫీ తయారు చేసి స్వయం గా వడ్డించింది. ఆ సందర్భంగానే ముసలాయన అన్నాడు.



ి దీ బ్లాంక్స్' అని అంటే 'ఫిల్ ఇన్ ది బ్యాంక్స్' ుపడిందిట మీ తాతగారికి. సదభిప్రాయం కాని బ్లాక్ అండ్ వైట్ టి.వి. కొనమంటే కలర్ ేసే ఆవేశపరుడు మీ తాత" అంది.

చంద్రం అంతా విన్నాక 'నువ్వే టి.వి. ఇవ్వు న్నాడు.

'అదేమిటి? నాకే ఎసరు పెట్టావా' అంది ష్టంగానే.

"అవునక్కా. ఎంతస్నేహితుడైనా టి.వి. అరువు ఇస్తాడు?' అన్నాడు.

ఆవిడకి నిజమేననిపించిందిట! నా టి.వి.ని ేసే సింది!

ఆ విషయం నాకెప్పుడు తెలిసిం ?

ముసలాయన కలర్ టి.వి. కొన్నాడు!

నిజానికి ఆ టైముకి నేను వి.సి.ఆర్. కొనా లని ప్లాను. కాని కొనలేదు! కారణం మీకు తెలుసు. మొదట ఉపయోగించేది నేను అవుతానో కానోనని భయం!

తాతగారు పిసినారి. రోగం వచ్చినా డబ్బు ఖర్చవుతుందని మందు వేసుకోని మొండివాడు.

ఆయన డాక్టర్ మిత్రుడొకడు 'సొంతవైద్యం కొంత మానుకో డాక్టర్‌గారికి తోడ్పడవోయ్' అని జోక్

టి.వి. ఖరీదు ఎక్కువనీ, నెమ్మదిగా రాబట్టాలని అను కున్నాడో ఏమో 'సామానులన్నీ తీసేసి అటకమీదికి ఎక్కించి ఒకవాటా అద్దెకి ఇద్దామని అనుకుంటున్నాను. ఎవరైనా మంచి కుటుంబం ఉంటే చూడండి' అన్నారు మాతో.

ముసలాయన చెప్పడం పేరిశాస్త్రిగారికీ, మా ఆవిడకీ చెప్పినా ఇక్కడకూడా మా ఆవిడదే గెలుపు. రెండురోజుల్లో ఓ కుటుంబాన్ని తీసుకువచ్చింది. సప్తమి

నాడు ఆయన ఇల్లు కడిగించాడు. దశమినాటికల్లా ఇల్లు చక్కటి కుటుంబంతో కలకలలాడుతోంది.

అగ్రికల్చరల్ ఆఫీసులో సూపరింటెండెంటు, భార్యా నలుగురు పిల్లలతో చేరాడు. అందరివీ కళగల ముఖాలు. సందడిగా ఉన్నారు. ఇద్దరాడపిల్లలూ, ఇద్దరు మగపిల్లలూ.

18 ఫస్టటర్మ్, కామన్ డిఫరెన్స్ మైనస్‌ఫోర్ ఉన్న అర్థమేటిక్ ప్రోగ్రెషన్‌లో ఉన్నాయి వాళ్ళ వయసులు. ఆడవాళ్ళు పంచరంగుల చీరలు కడితే ఆయన చీర రంగుల పంచలు కడుతున్నాడు.

ఏ మాట కామాటే చెప్పుకోవాలి. తాతగారు చదరంగంలో గొప్ప ఆటగాడు. వయోభేదం బాగాఉన్నా చదరంగం అంటే నాకున్న అభిమానం వల్ల ఆయనకి దగ్గిరయ్యాను.

ఆ రోజు మేము సీరియస్‌గా ఆడుతుంటే అప్పుడే సంపూర్ణ యవ్వనంలోకి అడుగుపెడుతున్న అమ్మాయి గదిలోకి అడుగుపెట్టింది.

కుందం ధరించి కుందనంలా మెరిసిపోతున్న ఆ అమ్మాయి తాతగారికి బాగా నచ్చింది. తృప్తిగా చూశారు ఆయన.

'మా ఇంట్లో అద్దెకుండేవాళ్ళమ్మాయి' అంటూ నాకు పరిచయం చేశారు.

తాతగారూ అంటూ ఆయనతో ఎప్పుడో వరస కలిపేసింది. చదరంగానికి మంచినీళ్ళూ, కాఫీ, టిఫిన్లూ ఏర్పాటు చేసింది. రోజూ ఆమెని గమనిస్తూనే ఉన్నాను.

అందం, చొరవ, అణకువ అన్ని శుభ లక్షణాలూ ఉన్న ఆ అమ్మాయి చందూకి బాగుంటుందని నాకు అనిపించింది. తాతగారికీ అనిపించి ఉండాలి. ఎందుకంటే ఆ పిల్లతో పరిచయం పెరిగిన కొద్దీ ఆయన సహజగాంభీర్యం అంతా ఆకాశంబున నుండి శంభుని శిరంబు మీదికీ, అందుండి శీతాద్రికీ, అక్కడనుండి భువికీ... అలా దిగిపోవడం ప్రారంభించింది.

మగపెళ్ళి వాళ్ళు ఆడపెళ్ళి వాళ్ళని చూసినట్లు, హౌస్‌ఓనరు టెనెంట్లని చూసినట్లు, క్షితిజ సమాంతరతలానికి నలభై అయిదు డిగ్రీల ఊర్ధ్వకోణంలో తలఉంచి ఇతరులని క్రిందికి చూడటం మానేశాడు.

'సీతా అమ్మనడిగి కాఫీ పట్రామ్మా' అనేంత వరకూ వచ్చేసింది. కోడల్ని చూసినంత తృప్తిగా చూసుకోవడం మొదలుపెట్టాడు. (చా) మన ఛాయల్లోనే ఉన్న ఈ పిల్ల ఈయన కింత గా నచ్చడానికి కారణం ఏమిటబ్బా అని ఆలోచిస్తున్న సమయంలో సమాధానం (మెదడు తలుపు) తట్టింది!

ఇది మా ఆవిడ ప్లాన్ కాదుగదా! ఈ అమ్మాయి చందూ రెండోసారి ప్రేమించిన అమ్మాయి కాదుగదా!

(ఆట అయిన) వెంటనే ఇంటికి వెళ్ళి ఆవిడని అడిగాను. ఆవిడ ముసి ముసి నవ్వులు నవ్వేసింది. 'పెళ్ళి కుదరగానే నేనడిగినది ఒప్పుకోవాలి' అంది.

పాతికేళ్ళు వస్తున్నా మా ఆవిడకి చిన్నప్పటి తీరనికోరిక ఒకటి మనసులో కదులుతూనే ఉంది. మల్లెలతో పూలజడ వేయించుకుని ఫోటో తీయించుకోవాలని. (ఇంట్లో కెమేరా ఉంది.) అంతవరకూ నాకు అభ్యంతరం లేదుగానీ ఫోటోలో నేనుకూడా ఉండాలట. దానికి ఒప్పుకోకుండానే ఇన్నాళ్ళూ గడిచిపోయింది.

చందూ, సీతల వివాహం జరుగుతున్న సమయంలో పేరిశాస్త్రిగారికి అనుమానం వచ్చి బల పడింది. తర్వాత ఇదంతా మా ఆవిడప్లాన్ అని తెలిసి మనసులోనే ఆవిడని మెచ్చుకున్నాడు.

నా దగ్గర ఆవిడ ఆధిక్యతని ఒప్పుకున్నాడు. అయినా 'మాఊళ్ళో అ ప్లాన్ నేను కూడా వేస్తాను. చూడండి. ఎలా సక్సెస్ అవుతుందో' అన్నాడు కాన్ఫిడెంట్‌గా.

వాళ్ళ ఊళ్ళో ఆయనకొక సొంత ఇల్లు ఉంది. మధ్యవాటా ఆయనది, దక్షిణం వాటా ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఉత్తరం వాటాలో ఉన్నది ఉప్పు సత్యాగ్రహం రోజుల్లో పెళ్ళి చేసుకున్న దంపతులు.

ఇద్దరికీ క్షణం పడదు. శాస్త్రిగారు తన వాటాలోకి వెళ్తుంటే ఉత్తరంవైపు నుంచి వాగ్యుద్ధాలూ, గిన్నెలు ఎగిరిన చప్పుళ్ళూ వినపడుతుంటాయి.

ఆయన బాగా ఆలోచించి మా ఆవిడ ప్లాన్‌ని దృష్టిలో పెట్టుకుని ఒకరినొకరు తియ్యగా పలకరించుకుంటూ ఆప్యాయంగా ఉండే ఒక జంటకి దక్షిణం వాటా అద్దెకిచ్చాడు.

నాతో 'వీళ్ళని ఒక్కనెల చూస్తే చాలు ఆ దంపతులు మారిపోవడం ఖాయం! చూస్తూ ఉండండి' అన్నాడు.

ఒకనెల తర్వాత వెళ్ళనే వెళ్ళాడు. గోడకి కొట్టిన బంతిలా తిరిగిరానే వచ్చాడు! వాగ్యుద్ధాల హోరు, గిన్నెల చప్పుళ్ళూ పోనే లేదట. అయితే ఒక మార్పు. ఈ మాటు ఉత్తరం నుంచీ దక్షిణం నుంచీ కూడా వినిపిస్తున్నాయి!

మా ఆవిడ గెలుపూ, పేరిశాస్త్రిగారి ఓటమీ ఆవిడ ఆధిక్యతని తిరుగులేకుండా నిరూపించాయి. ఆవిడకి పట్టుచీర దొరికింది. మల్లెపూల జడ వేసుకుని, పట్టుచీర కట్టుకుని మా తమ్ముడు ఫోటోతీయగా నాతో ఫోటో దిగాలన్న మనోరథం కూడా నెరవేరింది! ★




## అందం

"అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి నిన్న బ్యూటీపార్లర్‌కి వెళ్ళావు కదా. ఏం చెప్పారేమిటి?" అడిగింది లక్ష్మి.

"అలంకరించుకోవడం మానేస్తే అందం రెట్టింపవుతుందని" చెప్పింది కమల.

-పి.వి.మురళీకృష్ణ
ఇ.నెం.16-11-418/3/2
ఆంధ్ర లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్-500 036.





డా॥శివ, కార్టూనిస్ట్, పోస్ట్॥బషీరాబాద్, వయా॥మోర్తాడ్, జిల్లా॥నిజామాబాద్.